ఆరుగుంటపల్లి గ్రామస్తులతో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

వాజేడులో భద్రాచలం ఎమ్మెల్యే పర్యటన

వాజేడు, జనవరి 23 : మండలంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పర్యటించారు. మంగళవారం ఆయన ఆరుగుంటపల్లి గ్రామం నుంచి తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంత గ్రామమైన టేకులగూడెం వరకు వెళ్లారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారి రావడంతో ఆయా గ్రామాల బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా పలుకరించారు. సమస్యలపై ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తులను స్వీకరించారు. శ్రీ కాశీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తల్లడి పుష్పలత, ఎంపీపీ శ్యామల శారద, మొరుమురు సర్పంచ్ పూసం నరేశ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు బోదెబోయిన బుచ్చయ్య, పెనుమల్లు రామకృష్ణారెడ్డి, శంకర్‌దయాళ్, కొత్తగట్టు శ్రీనివాస్, లోటపెటల రాంబాబు, బోదెబోయిన మోహన్‌రావు, ఎట్టి సుమంత్, ముడిగా తిరుపతియాదవ్ పాల్గొన్నారు.

సదరం క్యాంపులో 30 మందికి పరీక్షలు

ములుగురూరల్, జనవరి 23 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలోని మంగళవారం సదరం క్యాంపు నిర్వహించారు. వైద్యాధికారులు శ్రీపతి, నరేశ్ చెవిటి, మూగ, అంగ వైకల్యం ఉన్న వారికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో మొత్తం 30 మందికి పరీక్షలు చేయగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు 15 మంది ఉండగా సర్టిఫికెట్ రెన్యువల్‌కు మరో 15 మంది హాజరయ్యారు. మీ సేవ కేంద్రాల్లో ఈ నెల 30న స్లాట్ బుక్ చేసుకున్న వారు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని వైద్యాధికారులు వివరించారు.

గ్రంథాలయాల్లో వసతులు కల్పించాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ములుగు రూరల్, జనవరి 23 : జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆ శాఖ అధికారులను అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆమె సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. పాఠకుల కోరిక మేరకు అదనంగా పుస్తకాలను కొనుగోలు చేయాలన్నారు. కాగా, వసతుల కల్పనకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.1.09 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు గ్రంథాలయ ఇన్‌చార్జి అలివేలు అదనపు కలెక్టర్‌కు తెలిపారు. సమావేశంలో డీపీవో వెంకయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు

తాడ్వాయి, జనవరి 23 : మేడారం పరిసరాల్లోని ప్రభుత్వ భూముల్లో జోరుగా అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. రాత్రివేళలో జరుగుతున్న మట్టి తవ్వకాలపై రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. జాతరను పురస్కరించుకుని పరిసర ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు కొందరు పంట పొలాలను లీజుకు తీసుకున్నారు. అందులోని గుంతలను పూడ్చి లెవల్ చేసేందుకు కావాల్సిన మట్టిని అక్రమార్కులు 100/1 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూముల నుంచి తరలిస్తున్నారు. ఒక్కో ట్రిప్పుకు రూ. 1500 నుంచి రూ. 2 వేల వరకు ట్రాక్టర్ యజమానులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ భూమి నుంచి మట్టిని తరలిస్తూ పెద్ద పెద్ద చెట్లను సైతం కూల్చివేస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ తోట రవీందర్‌ను వివరణ కోరగా కొంగళమడుగు ప్రాంతంలో ప్రభుత్వ భూమి లేదని సమాధానం ఇచ్చారు.

ప్రభుత్వ భూమిలో అక్రమార్కులు మట్టి తీయడంతో ఏర్పడిన గుంత

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KUDA PLOTS FOR SALE

★Hanumakonda సిటికి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. వెంటనే సంప్ర: T. రవి, సెల్: 9533398666
NTW-5684

PLOTS FOR SALE
★అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి||-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటి కలదు. సెల్: 9030769178
NTW-323116

CHANGE OF NAME
I, Smt. VIJAYA LAXIMI W/o G. Bhadraiah (Old Name) my name changed as GOWRI SHETTY VIJAYA LAXMI (Updation Aadhar & DOB: 15-06-1953) W/o G. BHADRAIAH (New Name), R/o H.No. 2-9-137/1/4, Vikas Nagar, Hanamkonda, Hanumakonda District, T.S. and Solemnly Declare.

PLOT FOR SALE
★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255
NT-320381

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

రాజకీయ సన్యాసానికి సిద్ధంగా ఉండాలి

- చేసిన ఆరోపణలను నిరూపించాలి
- దాతల సహకారంతోనే ఆలయ నిర్మాణం
- సొంత ట్రస్ట్ పేరుతో రిజిస్ట్రేషన్ జరగలేదు
- భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి
- ఎమ్మెల్యే సత్యనారాయణరావుపై ఫైర్

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 23 (నమస్తే తెలంగాణ) : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంపై అసత్య ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వాటిని నిరూపించాలని, లేదంటే రాజకీయ సన్యాసానికి సిద్ధంగా ఉండాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గండ్ర వెంకటరమణారెడ్డి దేవుడి పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని, జనం సొమ్ముతో ఆలయం నిర్మించారని, సొంత ట్రస్ట్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారని అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. చేసిన ఆరోపణలను నిరూపించకుంటే రాజకీయ సన్యాసం చేస్తానన్న మాటకు గండ్ర సత్యనారాయణరావు కట్టుబడి ఉండాలన్నారు. ఆలయ నిర్మాణంలో దాతల సహకారం ఉందని, వారి పేర్లు సైతం ప్రదర్శించామన్నారు. ఇప్పటి వరకు ఆలయానికి రూ.7.70 కోట్లు ఖర్చు కాగా, అందులో రూ.5.33 కోట్లు గండ్ర వెంకట రమణారెడ్డి సొంతంగా ఖర్చు చేశారన్నారు. ఆలయాన్ని 35 మంది సభ్యులతో కూడిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ పేరిట రిజిస్ట్రేషన్ చేశారని గుర్తు చేశారు. జీఎంఆర్ ట్రస్ట్‌కు, ఆలయానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆలయ ట్రస్ట్‌లో సభ్యురాలిని కాకపోయినా తనపై ఒక రౌడీ షీటర్‌తో కేసు వేయించారన్నారు. రాజలింగమూర్తి మీ పార్టీ కార్యకర్త కాకపోతే 268 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన షాపును వెంటనే సీజ్ చేయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రజల కోసం నిర్మించిన ఆలయంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం మానుకోవాలని వెంకటరాణి హితవు పలికారు. సమావేశంలో ఎంపీపీ మందల లావణ్యాసాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు మురళి, తిరుపతి, సమ్మయ్య, ఆకుదారి మమత, ఎడ్ల మౌనిక, నాయకులు కరాటే శ్రీను, సేనాపతి, బాలరాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బాలికలను రక్షించడం మన బాధ్యత

గిరిజన సంక్షేశాఖ సెక్రటరీ శరత్

బాలికల సంరక్షణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సెక్రటరీ శరత్, డైరెక్టర్, కలెక్టర్

తాడ్వాయి, జనవరి 23 : బాధ్యత గల ప్రతి అధికారి బాలికల సంరక్షణకు కృషి చేయాలని, వారిని రక్షిస్తే అమ్మను గౌరవించినట్లే అని గిరిజన సంక్షేమశాఖ సెక్రటరీ శరత్ అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మేడారంలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించగా సెక్రటరీతో పాటు డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పీవో అంకిత్, ఎస్పీ శబరీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు 'బాలికలను రక్షిద్దాం.. చదివిద్దాం, బేటీ బచావో, బేటీ పడావో' నినాదాలతో ఉన్న స్టిక్కర్లను ఆవిష్కరించారు. బాలికల సంరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసి పోస్టర్‌పై సంతకాలు చేశారు. బాలికల రక్షణకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్న జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులను వారు అభినందించారు. మేడారం జాతరలో బాలికల అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, సఖీ సిబ్బంది కిరణ్ పాల్గొన్నారు.

సమస్యలొస్తే 1098కు ఫోన్ చేయాలి

మంగపేట, జనవరి 23 : సమస్యలు ఎదురైనప్పుడు బాల, బాలికలు చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098కు ఫోన్ చేసి అత్యవసర సాయం పొందాలని బాలల సంక్షేమ సమితి సభ్యులు ఆకులపల్లి మధు, షాహెద, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు సూచించారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం మండలంలోని కమలాపురం ఆర్ఎంసీ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీడబ్ల్యూసీ మెంబర్లతో పాటు సీడీపీవో హేమలత, చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా కో ఆర్డినేటర్ నరేశ్ మాట్లాడారు. బాల, బాలికలు యుక్తవయసులో ప్రేమ, వ్యసనాలకు లోనై బంగారు భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని సూచించారు. సెల్ ఫోన్ యాప్‌ల్లో అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో డీసీపీయూ మండల ఇన్‌చార్జి భూక్యా రాజు, స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఫ్రాన్సిన్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ గీత, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

టేకుమట్ల : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని మిషన్ శక్తి ఇన్‌చార్జి కో ఆర్డినేటర్ అనూష, బాలల సంరక్షణ అధికారి రాజ కొమురయ్య సూచించారు. ఈ నెల 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని కేజీబీవీలో బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమం లో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, డీసీపీయూ కౌన్సిలర్ శైలజ, మమత, సురేశ్ పాల్గొన్నారు.

ప్లాంటేషన్‌ను పరిశీలించిన డీఎఫ్‌వో

కాటారం, జనవరి 23 : మండలంలోని దామెరకుంట సెక్షన్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్‌ను డీఎఫ్‌వో వసంత మంగళవారం పరిశీలించారు. ప్లాంటేషన్ వివరాలను అడిగి తెలుసుకొని మొక్కలను సంరక్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆమె వెంట ఇన్‌చార్జి రేంజర్ కిరణ్‌కుమార్, సెక్షన్ అధికారి చంద్రశేఖర్, ఎఫ్‌బీవో రాజ్‌కుమార్ ఉన్నారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

భూపాలపల్లి ఏరియా జీఎం శ్రీనివాసరావు

భూపాలపల్లి రూరల్, జనవరి 23 : గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తన కార్యాలయంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎంపికైన ఉత్తమ ఉద్యోగులను సన్మానిస్తామని, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని జీఎం తెలిపారు. సమావేశంలో ఎస్ వోటు జీఎం బండి వెంకటయ్య, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, ఎస్ఈ శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ టీ రవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

జిల్లా రవాణ శాఖాధికారి సందానీ

కృష్ణకాలనీ : ఆర్టీసీ ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న డీటీవో సందానీ

కృష్ణకాలనీ/కాటారం/మహదేవపూర్, జనవరి 23 : టీఎస్ఆర్టీసీలో పనిచేస్తున్న డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని భూపాలపల్లి జిల్లా రవాణ శాఖాధికారి ఎండీ సందానీ సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీవో మాట్లాడుతూ డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ బస్సు నడపాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మీనారాయణ, డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే కాటారం ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుంచి ప్రధాన కూడలి వరకు ఆటోలతో నిర్వహించిన అవగాహన ర్యాలీలో డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆటో తదితర వాహనదారులకు ఎస్సై కే ప్రసాద్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్, ధనుంజయ్, సుష్మిత, రమ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్, హెచ్ఎం

మహదేవపూర్, జనవరి 23 : మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ సీనియర్ విభాగంలో 'కమ్యూనికేషన్ ట్రాన్స్‌పోర్ట్' అంశంపై విద్యార్థులు పూజిత, స్నేహ, జూనియర్ విభాగంలో 'కంప్యూటేషన్ థింకింగ్' అంశంపై సిద్ధార్థ, అశ్వత్ ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గైడ్ టీచర్లు సముద్ర, మొగిలి, విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందించి మెమెంటోలను అందజేసి రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

మహదేవపూర్, జనవరి 23 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ డీ శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసన్ డీ రమేశ్ ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్ర పటానికి పూల మాలలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు జున్ను విజయ్ కుమార్, నర్సయ్య , వైస్ ప్రిన్సిపాల్ చంద్రపల్కల ప్రసాద్, అధ్యాపకులు సరిత, సమ్మయ్య, సదాశివ్, సంధ్య, శ్వేత, రమ, లైబ్రేరియన్ విజయరామారావు, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజుపేట హైస్కూల్‌లో..

మంగపేట : మండలంలోని రాజుపేట ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రావుల భాస్కర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, బానోత్ బాలాజీ, జమున, రాజ్యలక్ష్మి, లావణ్య, పద్మ, మహాదేవి, సుజాత, ప్రమీల, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువు మానేసిన పిల్లల కోసం సర్వే

టేకుమట్ల, జనవరి 23 : చదువు మానేసి పనులకు వెళ్తున్న 0–14, 15–19 ఏళ్ల బాలబాలికలను గుర్తించేందుకు మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే చేస్తున్నట్లు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ) మైదం మహేశ్ తెలిపారు. మధ్యలో చదువు ఆపేసిన, అసలే చదువుకోని వారిని గుర్తించి, వారి వయసుకు తగిన తరగతిలో చేర్పించనున్నట్లు ఆయన తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా, అందరికీ విద్యనందించాలనే ఉద్దేశంతో సర్వే నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు ముగ్గురిని గుర్తించామని మహేశ్ పేర్కొన్నారు.

టెక్నికల్ ఏవోకు అస్వస్థత

ములుగురూరల్, జనవరి 23 : వ్యవసాయ శాఖలో టెక్నికల్ ఏవోగా విధులు నిర్వర్తిస్తున్న వినయ్‌కుమార్ మంగళవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేర కు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థాయి అధికారులు, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వినయ్‌కుమార్ పాల్గొన్నారు. గతంలో గుండె సంబంధిత వ్యాధితో బాధపడి శస్త్ర చికిత్స చేసుకున్నట్లు తెలిసింది. కాగా, వీడియో కాన్ఫరెన్స్‌లో అకస్మాత్తుగా అస్వస్థతకు గురి కావడంతో తోటి అధికారులు హుటాహుటిన ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స చేసిన వరంగల్‌కు రెఫర్ చేయగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కేఏ గౌస్‌హైదర్, ఇతర అధికారులు తోడు వెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం వినయ్‌కుమార్ పరిస్థితి నిలకడగా ఉందని డీఏవో తెలిపారు.

కొత్తపేట జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

ప్రజలకు అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, జనవరి 23 : నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ 108లా సేవచేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి పేద వారికి ఆరు గ్యారెంటీలు అందేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు రాంనర్సింహారెడ్డి, గాజర్ల అశోక్, అప్పం కిషన్, మధు వంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, ఎంపీటీసీ దబ్బెట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

భూపాలపల్లి రూరల్/ములుగు రూరల్, జనవరి 23 : వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని భూపాలపల్లి, ములుగు జిల్లాల కలెక్టర్లు భవేశ్‌మిశ్రా, ఇలా త్రిపాఠి మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. 1 నవంబర్ 2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులైన వారు వచ్చే నెల 6లోపు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో ఓటు హక్కు ఉన్నప్పటికీ మళ్లీ నమోదు చేసుకోవాలన్నారు. 2021 ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి జిల్లాలో సుమారు 15 వేల మంది పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోగా, ఈ సారి ఇప్పటి వరకు 2,500 మంది, ములుగు జిల్లాలో 10,323 మందికి 824 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పూర్తి వివరాలకు తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో సంప్రదించాలని వారు సూచించారు.

నేడు సదరం క్యాంప్

భూపాలపల్లి రూరల్, జనవరి 23 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రిలో బుధవారం సదరం క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మీ సేవ కేంద్రంలో నూతన, రెన్యువల్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న ఎముకలు (ఆర్థోపెడిక్), చెవిటి, మూగ (ఈఎన్‌టీ) వైకల్యం ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. అర్హులైన దివ్యాంగులు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

ఏటూరునాగారం, జనవరి 23 : మండలంలోని ఆకులవారి ఘనపూర్‌కు చెందిన జగన్నాథం హరిబాబు(38) మంగళవారం తెల్లవారు జామున ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. చిరు వ్యాపారం చేసుకుని జీవిస్తున్న హరిబాబు మద్యానికి బానిసయ్యాడు. సోమవారం రాత్రి భార్యతో గొడవ పడి తెల్లవారే సరికి ఇంట్లో తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తాగిన మైకంలో ఉరేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య భాగ్యలక్ష్మి. ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

యజమానికి నోటీస్ ఇస్తున్న కార్యదర్శి శరత్

గోవిందరావుపేట, జనవరి23 : మండలంలోని పస్రా గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిద్దాలని జీపీ కార్యదర్శి పూనెం శరత్ అన్నారు. మంగళవారం ఆయన అన్ని దుకాణాలకు తిరుగుతూ యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడారం జాతరలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, ఇందు లో భాగంగా వ్యాపారులు ప్లాస్టిక్‌ను వాడవద్దని సూచించారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు అజయ్, శ్వేత, సంపత్ పాల్గొన్నారు.

జంపన్నవాగులో అడ్డుకట్టల పనులు ప్రారంభం

తాడ్వాయి, జనవరి 22 : మేడారం జంపన్నవాగులో ఇసుక బస్తాలతో అడ్డుకట్టల పనులను మంగళవారం ఐబీ అధికారులు ప్రారంభించారు. మహా జాతరలో భాగంగా భక్తులు వాగులో పుణ్యస్నానాలు చేసేందుకు నీళ్లు నిలిచేలా ఇసుక బస్తాలతో అడ్డుకట్టలు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు ప్రమాదాల బారిన పడకుండా మూడున్నర ఫీట్ల లోతుతో వాగు మొత్తంనీళ్ల ప్రవహించేలా ఇసుకను లెవలింగ్ చేయించారు. చిలకలగుట్ట నుంచి కొంగళమడుగు వరకు వాగులో అడ్డుకట్టలు వేస్తున్నారు.

ఏవైఎస్ మండల కమిటీ ఎన్నిక

టేకుమట్ల, జనవరి 23 : అంబేద్కర్ యువజన సంఘం (ఏవైఎస్) మండల కమిటీని ఆ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, జిల్లా అధ్యక్షుడు పుల్ల ప్రేమ్ సాగర్, ప్రధాన కార్యదర్శి జోగుల రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నేరెళ్ల రామకృష్ణగౌడ్, అధ్యక్షుడిగా అరగొండ రాజయ్య, ఉపాధ్యక్షులుగా పారనంది రాములు, మాడుగుల వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా గాదం దామోదర్, సహాయక కార్యదర్శిగా కొండ్ర సారయ్య